REGD. N No. 45
M 3813

దయచేయండి!
మీకుటుంబ అవసరముల
కన్నిటికీ—
ఆదర్శ కేంద్రము
ఆనందభాండార్
సుల్తానుబజారు
దండస్వామి మార్కెట్టువద్ద
హైదరాబాదు - దక్కన్
ప్రొప్రయిటరు
మంత్రిప్రగడ వేంకటేశ్వరరావు

విడిపతికం౧ ౮

గోలకొండ పత్రిక.

ప్రతి సోమ, గురు వారములందు వెలువడు అర్ధవార జాతీయ పత్రిక.

ప్రతియింట నుండతగిన
గ్రంథములు
... సంవత్సర గ్రంథములు
... వెలువడుచున్నవి.
360 పేజీల గ్రంథములు
రూ. ౧-8-0 మాత్రమే
పై గ్రంథములు దొరుకుచోటు
సుల్తానుబజారు దండస్వామి
మార్కెట్టువద్ద హైద్రాబాదు, ద.
ప్రకాశకులు:
మం. వేంకటేశ్వరరావు

సంపుటము ౧౯ ● హైదరాబాదు దక్కన్ ఫా. శ. ౧౩౫౪ తారణ సం, ఫాల్గుణ శు ౧౧ (౨౨-౨-౧౯౪౫ ఫ.) గురువారము ● సంచిక ౭౦

నిర్మాణ కార్యక్రమానికిగూడా నిర్బంధమే?

రాజకీయ ఖైదీలను హింసించటం అన్యాయం

వార్ధా ఫిబ్రవరి ౧౮

బీహారు, ఒరిస్సా ప్రభుత్వాలు ఆయా రాష్ట్రములయందలి కాంగ్రెసు నాయకులగు శ్రీ పురుషోత్తందాస్ టాండన్ మొదలైనవారిని మరల అరెస్టుచేసిన సందర్భమున గాంధీమహాత్ముడు యిట్లుఒక ప్రకటన గావించినారు.

"శ్రీ భూలాభాయి దేశాయిగారు వైస్రాయిగారితో సంప్రదించుచుండగా ఆ సంభాషణల ఫలితముగా ఏదో మహత్కార్యసిద్ధి అవుతుందని భారతీయులంతా నోరూరుచున్న ఈ దినాల్లో ప్రముఖ కార్యకర్తలను మరల నిర్బంధించుట ఎంతో నిరుత్సాహాన్ని కలిగించింది. అందువల్ల వైస్రాయి దేశాయీల సంభాషణలు వృధాయని భావించవలసి వస్తున్నవి.

"బీహారు కాంగ్రెసు కార్యకర్తలు నాచే తయారుచేయ పడిన పదిహేను సూత్రముల నిర్మాణ కార్యక్రమమును నేను సూచించినట్లుగానే అమలునందు పెట్టుటకై ప్రయత్నించుచున్న సమయములో యీ అరెస్టులు జరిగినవి. ఈ కార్యక్రమములో రాజకీయములంటే సాధారణముగా ఏమని అర్థం చేసుకొనబడుచున్నదో, అట్టిరాజకీయ వాసనలేవియు లేవు. కాని ఈ కార్యక్రమాన్ని భారతీయులంతా సక్రమంగా ఆచరణలో పెట్టినట్లయిన సత్యాగ్రహంతోను పార్లమెంటరీ కార్యక్రమాలతోను అవసరంలేకుండానే భారత స్వాతంత్రం లభిస్తుందని మాత్రము నేను నిస్సందేహంగా చెప్పగలను. ఈ ఆశయ సాధనకై అహింసా సైనికులు ప్రతిదినము సాధించవలసినదే. దీనికి ఆటంకము గల్గినప్పుడు సత్యాగ్రహ యుద్ధము ఉండనే యున్నది.

"సాముదాయిక సత్యాగ్రహం ప్రారంభించవలెనంటే దాని బాధ్యత నేనొక్కడను మాత్రము తీసుకొనవలసినవాడను. కాని అటువంటివి యింతలో ప్రారంభించే కార్యక్రమము ఏమీలేదు.

"ఇంతకూ బీహారు ప్రభుత్వమువారి యాచర్య శ్రీ ప్రజా పతిమిశ్రాగారు యిచ్చినట్లు ఆరోపింపబడిన ఉపన్యాసముపై ఆధారపడియున్నది. ఉపన్యాసమెట్టిదో తెలియదు. దాన్ని ప్రభుత్వమువారు అణచిపెట్టినారు.

ఈ నిర్మాణ కార్యక్రమాన్ని కొనసాగించేటప్పుడును అహింసా మిశ్రాగారేగాదు: ఏ కాంగ్రెసు కార్యకర్తగాని తీవ్రమైన ఉపన్యాసాలు చేసేటందుకు అవకాశములేదు. సరిగదా, అట్టివాటిని ఉపేక్షించుటగూడ వారికి తగదు. నా సూచనలప్రకారం కాంగ్రెసు కార్యకర్తలంతా పని చేస్తున్నారని నాకు తెలుసును. కాని, ప్రతిఘటన మొదలైన విషయాలు సాధ్యతనుగూర్చి సూత్ర ప్రాయంగాగూడ ముచ్చటించగూడదనుటయు, నిర్మాణ కార్యక్రమమునకు దీనినొక షరతుగా పెట్టటము అనుచితము.

"రాజకీయ సాంఘిక, ఆర్థకముగా భారత స్వాతంత్రకు ఈ కార్యక్రమపు ఆశయమనుట నిస్సంశయము. దాని సాధనకై నాచే నిర్మింపబడిన అహింసాపూరితమైన యీ ప్రణాళికనే ప్రభుత్వమువారు సహించలేనిచో, భారత స్వాతంత్రమును గురించి చేయబడే వాంబిక ప్రకటనల అర్థమేమిటి?

"నన్ను బాధిస్తున్న మరియొక విషయమేమిటనగా, రాజకీయ ఖైదీలను నేరముచేసినామని ఒప్పించుటకై చేయుచున్న హింసా కృత్యములు: దీని యదార్థ్యమునకు తార్కాణముగా కొల్హాపూర్ సంఘటన అందరకు తెలిసియేయున్నది. ఇట్లాంటి వాటిని గురించిన వార్తలు నావద్ద కిటీవల అపరిమితముగా వచ్చినవి వాటిలో కొన్ని గాకపోయినకొన్ని అయినా వాస్తవములై యుండవలయును. ఈ విధముగా నిర్బంధమునందున్నవారిని హింసించు పద్ధతిని పూర్తిగా నిరోధించుట అవసరమని అధికారులు గ్రహించు సమయము కాదాయిది?

"ఇండియా మొదలైన దేశాలు రక్తములనోడుచు మిత్రమండలివారి పాపములకు చుట్టుకొని యుండగా యీ యుద్ధమునందు వారు పొందు విజయము నామమాత్రముగానే యుండగలదు. నాశనముగానున్న పానిస్టు, నాజీ జపానుల బూడిదనుండి ఒక భయంకర నూతన భూతము ప్రభలిల్లి, కనుబడినదానినల్లా కబళిస్తూ, తుదకు ఆ ప్రయత్నంతో దానే నాశనమౌతుంది. తరువాత మిగిలేదేమిటో నాకే తెలియదు, అనిమహాత్ముడు తనప్రకటనను పూర్తిచేయుచు యీ ప్రకటన చేయుట తనకే విషాదకరముగాయున్నదనియు, ఇంకాచెప్పవలసినది చాలా యున్నదనియు ప్రస్తుతమింత చాలుననియు తెలిపిరి.

యుద్ధవార్తాసంగ్రహం

పసిఫిక్ రంగములో అమెరికాసైన్యములు కారిడార్ పై గొడుగులద్వారా దిగిఅందలిముఖ్యప్రదేశాలనన్నిటిని పట్టుకొన్నారు త్వరలోనేయీ స్థలమంతా ఆక్రమించుకోగలరు ఇవోజిమాను పైగూడదిగుటకు అమెరికాదళములు నాలుగు ప్రయత్నములుచేసి తుదకు అందుప్రవేశించి జపానీఎదురు దాడులను లెక్కచేయకుండా ముందుకుసాగుచున్నవి.

జపాను ముఖ్యపట్టణమగు టోక్యోపై వరుసగా నాలుగురోజులనుండి అమెరికన్ విమానదళములు బాంబులవర్షము కురిపిస్తున్నవి అయినప్పటికి జపానురాకసులు ఎమాత్రమూదంగినట్లుకనబడటంలేదట

బర్మారంగములో అరకాన్ లో మిత్రసైన్యాలుకొన్ని క్రొత్త ప్రదేశములను వశముచేసుకొన్నవి ౧౪ వదళమువారు ఐరావతినదినిదాటి ముందుకుసాగుచునేయున్నారు.

రష్యాజర్మనీ యుద్ధములో బ్రెస్లావద్ద లక్షమంది ౧౦౧౦మనులు ఉచ్చులో చిక్కుకొని బంధింపబడినారని వార్తలువచ్చినవి జర్మనులు యీరంగమునందంతటా తీవ్రతర ప్రతిఘటనచేస్తున్నారు డాన్యూబ్ నది ఉత్తరతీరమ్మున కొన్నిప్రదేశాలను రష్యావారు వదలివేయ వలసివచ్చినదట.

పశ్చిమరంగంలో కనడాదళములు జర్మనీయందలి ప్రధానకీలక స్థానమగుకలేవనగరాన్నిపట్టుకొన్నవి నగరవీధులలో యుద్ధము భయంకరముగా నడచుచున్నది.

....

శ్రీ పురుషోత్తం దాసు టాండన్ గారిని (యుపి శాసనసభ స్పీకర్) ప్రభుత్వమువారు గోరఖ్ పూర్ లో అరెస్టుచేసిరికాని ఫిబ్రవరి ౧౫వ తేది సాయంకాలము గం. ౬-౩౦ కే విడుదల గావింపబడిరి. వీరి అరెస్టుకు విడుదలకు కారణాలు అధికారులకే స్పష్టంగా తెలియనట్లున్నదని టాండన్ గారు అన్నారు.

భారతీయ స్వాతంత్ర్య పురోగమనాన్ని ఎవ్వరు అరికట్టజాలరు

జఫరుల్లాగారి ఘాటైన ఉపన్యాసం

లండన్ ఫిబ్రవరి ౧౭

లండన్ నగరములో నేడు ప్రారంభమైన కామన్ వెల్తు సంబంధమహా సభలో సర్ మహమ్మద్ జఫరుల్లా ఖానుగారు మాట్లాడుచు యిట్లుపలికిరి.

కామన్ వెల్తు రాజకీయ వేత్తలారా! ప్రపంచ శాంతికి కామన్ వెల్తునందలి రాజ్యముల స్వాతంత్ర్య రక్షణకు ౨౫ లక్షల తన సైన్యమును ఈయుద్ధమునందు త్రోసిన భారతదేశము తనకేమాత్రము స్వాతంత్ర్యము లేక దాస్యశృంఖలములలో యుండుట విరోధాభాసముగా మీకు కనుపించుటలేదా? ఇట్లు ఎంత కాలము ఓపికపట్టి వేచియుండగలదు,? భారతదేశము స్వాతంత్ర్య పురోగమనము సాగించినది మీరుదానికి దోహదమిచ్చినా సరే, ఆటంకము గలిగించినాసరే, దాని గమనమును మాత్రము ఏవరూ ఆపజాలరు. మీరందరు అనుమతించి దానికి అర్హమైన స్థానము నిచ్చినట్లయితే భారతదేశము కామన్ వెల్తునందు స్వతంత్ర రాజ్యముగా యుండగలదు. అట్లు కాకపోయినచో కామన్ వెల్తుతో సంబంధము లేకుండానే స్వాతంత్ర్యముపొందగలదు.

౧౮౩౦ సంవత్సరమునుండి భారతదేశము ప్రాచ్యమండలములో ప్రముఖస్థానము నాక్రమించి మిత్రరాజ్యాలవారికి అత్యంతముఖ్య ఆయుధాగారముగా పరిణమించింది. మనుష్యులతోను యుద్ధసామగ్రితోను ఎంతో సహాయము చేస్తున్నది. ఆకారణంగా దేశము ఆర్థికంగా ఎంతో దెబ్బతిన్నది. ఇంతేగాదు రాజకీయంగా బ్రిటన్ పై ఆధారపడి యుండుటకు వినుగు నిస్పృహ చెందుచున్నది. యుద్ధానంతర నిర్మాణములో భారత సమస్య ఉపేక్షాభావములో పడి వేయబడుతుందేమోనన్న అభిప్రాయము గల్గిన కొద్దీ యీ నిస్పృహ అధికమై పోవుచున్నది.

చైనా దేశము ఒ గొప్ప ప్రపంచ రాజ్యములలోనొకటిగా ఎంచబడుచున్నది. కాని చైనావంటి అన్నివిధాలా అర్హతగలిగిన భారతదేశమునకే ఈ అధోగతి ఎందుకు రాజకీయముగా పరతంత్రమై యుండుటవల్లనే గదా, ఇండియాలో అంతః కలహములున్నవి. నేనంగీ చెప్పవచ్చును. కాని, ఆ అంతః కలహ చైనాలోని కమ్యూనిష్టులకును కుమింగ్ టాంగ్ ప్రభుత్వానికి మధ్యనున్న కలహములకంటె అసాధ్యములు కావు.

యుద్ధ కార్య గమ్యంపై యున్నామని బ్రిటన్ అనవచ్చును. కాని యీ గడబిడలోనే మిగత ఎన్ని విషయాలలో మార్పులు చెప్పుటలేదు. మిత్రరాజ్యాల అంతర సద్భావ స్థాపనకై ఎన్ని పాట్లు పడుటలేదు. బ్రిటిష్ రాజ్యంకోసం, కామన్ వెల్తుకోసం ప్రపంచ శాంతి నెలకొల్పటంకొరకు యీ పరిస్థితి యింకా విషమించకుండా చూచుకోవటం అవసరము.

నేతగాళ్ల అవస్థ నూలు డిపోల అవసరము

హైద్రాబాదు ఫిబ్రవరి ౧౯

నిన్న టెక్స్ టాయిల్ కమిషనర్, (హైద్రాబాద్ స్టేట్) గారి వద్దకు అత్రాపుబల్దా భువనగిరి తదితర ప్రాంతపు నేతగాళ్ళు నూలుపెట్టెలపరిమిట్లకై వేచియుండిరి. వారందరుబట్టలు నేసుకొని ఏదినముకూలి ఆదినము సంపాదించుకొనువారు. పూర్వరీతిగా నూలుపెట్టెలు విరివిగా దొరుకకపోవుట అట్లుండ కంట్రోలు ధరకు ఒక మగ్గానికి ఒకనెలకుగాను ఒకనూలు పెట్టెదొరకుట అరుదు. కావున కమీషనర్ గారి పరిమిట్లనుబట్టి యైనా నూలుపెట్టెలు తీసుక పోదామని ఎందరో నేతగాళ్ళు పదిరోజులనుండి పట్నములో వేచియున్నారు పరిమిట్లుపొందినవారిలోకొందరికి నూలుపెట్టెలు లభిస్తున్నవి. కొందరికిలేదు. కారణము విచారించవారు ౧౫౪౦, ౪౧, ౪౨ లోవారు సికింద్రాబాదునుండి నూలు కరీదుచేయలేదని శికింద్రాబాదునూలు అసోసియేషన్ వారు పరిమిట్లను వాపసుచేయుచున్నారు. వీరెప్పటికి పోవలయునో తెలియకున్నది కొందరినేతగాళ్ళకు ఆయా స్థలాలనుంచి ఇనెస్పెక్టర్ల వద్ద తమ మగ్గాలు ఉన్నట్లు అతనితో సర్టిఫై (certify) చేయించి అతని పరిమిట్లను పొందిరావలయునని రేగెడానూరు సలహా నిచ్చుచుండిరి. ప్రతి నేతగాని ఇంటివాకాకెళ్ళి అతని యింటిలో ఎన్ని మొగ్గములాడుచున్నవో కనుగొనుట ఇన్స్పెక్టరుగారికి ఓపిక యుండదు నేతగాళ్ళేవచ్చి ప్రాధేయపడిన కాంచనం దక్షిణమోచనముని లంచము చూపెట్టవిచే పరిమిటు లభించటము కష్టము, అన్నివాసి తెచ్చిన శికింద్రాబాదు నూలు అసోసియేషన్ వారు ఇచ్చేది కష్టము. మారుమూల స్థలములనుంచి అందరు నేతగాళ్లే తమ ఒక్కొక్క మొగ్గమునకై శికింద్రాబాదుకే వచ్చి నూలు తీసుకొనవలయునన్న లంకమే ఏమ ఏది తాతప గరిఅన్నట్లు అవుతుంది. ఈ పరిస్థితులను గమనిస్తు టెక్స్ టాయిల్ కమీషనర్ గారు జిల్లానేత పరిశ్రమ కేంద్రాలలో నూలు డిపోలు ఏర్పాటు చేయించవలయును. అప్పటప్పటి నూలు వర్తకుల సొసాయిటీలను నిర్మాణముచేసి వారిద్వారా నేతగాళ్ళకు చిల్లరగా కంట్రోలు ధరకు దొరికేటట్లు సప్లయి చేయించవలయును. వారు సరిగా కంట్రోలు ధరకు అమ్ముచున్నారా లేదాయని ఇనెస్పెక్టర్ల ద్వారా చెక్ చేయించ వలయును. అప్పుడుగాని నేతగాళ్ళ అవస్థ దూరముకాదు నేతగాళ్ళపై సానుభూతి చూపించే వారందరు తమయభిప్రాయములనిచ్చి కమీషనర్ గారికి వినతి చేసుకొనవలయునని ప్రార్థన:

ఇట్లు
"ఒకనేత పరిశ్రామికుల శ్రేయోభిలాషి"

హైదరాబాదు యుద్ధ వారనిధికి లక్షరూపాయిల విరాళం

మ. ఘ. వ. నిజాంప్రభువు వారు హైదరాబాదు యుద్ధవారనిధికి లక్షరూపాయిల విరాళమును దయచేసినారని, ౧౭ ఫిబ్రవరినాడు హైదరాబాదు రేడియో నుండి హిజ్ ఎక్సలెన్సీ చత్తారీ నవాబ్ గారు ప్రకటించిరి. ఈ మొత్తమునుండి సగము హైదరాబాదీ సైనికుల సౌకర్యములకై వినియోగింపబడుననిరి.

తరువాత నవాబ్ సాహెబుగారు మాట్లాడుచు, యీ నిధి విరాళములకొరకై లోగా శికింద్రాబాదు, హైద్రాబాదుపేరులకు ప్రత్యేకముగా విజ్ఞప్తులు చేయబడినవనియు అట్లు గాకుండా యిప్పుడు హైద్రాబాదు శికింద్రాబాదు పారుల నుద్దేశించి గౌ. రెసిడేంటుగారును తాముడు సంయుక్త విజ్ఞప్తి చేయుటకు నిర్ణయించబడినదనీ, దీనివల్ల రెండు ప్రదేశములనుండి ఒక వర్యాయము వసూలు చేయుటకు వీలుండునని తెలిపి శతవిధాల యుద్ధ సహాయమునకై యిది ఆఖరు విజ్ఞప్తిగా వచ్చుననీ, అందువల్ల పుష్కలముగా విరాళముల నివ్వవలసినదని కోరిరి.

వేములవాడ తిరునాల

సిరిసిల్ల ౧౬ ఫర్వర్డి

నేను మహా శివరాత్రిరోజున ఉపవాసముండి సైకిలుపై వేములవాడ జాతర వెళ్లితిని, సిరిసిల్ల గ్రామ సమీపమున పోలీసువారు ఒక గుడిసె వేసుకొని ప్రతి మోటరుకారకు మామూళ్ళు వసూలు చేసికొనిరి. మీరు మిక్కిలి ప్రతిబంధివాని నాపి అణా మొదలుకొని అప్పినంత డబ్బు వసూలు చేసుకొనిరి. వేములవాడ గ్రామ బయటగూడా ఒక పోలీసు గుడిసెలో కానిస్టేబుల్స్ వుండి ప్రతిబండికి అణా వసూలు చేసికొనిరి, నేను విచారించి తెలుసుకొనగా ఇది పోలీసువారికి జాతరఖర్చని రూఢిగా తెలిసినది.

రాజేశ్వరిస్వామి దేవాలయములోనికి వెళ్ళటానికి బయట వచ్చుటానికి ఒకేద్వారము కలదు. వేరొక ద్వారము పశ్చిముపై పునిర్మించుట అత్యావసరము, హరిజనులకు లోనికి పోవుట నిషేధము గలదు, హరిజనుల దబ్బుమాత్రం దేవాలయం ముందట భరణిలో పెట్టించుకొందురు.

రాజేశ్వరస్వామి గుడికి మూడు ఫర్లాంగుల దూరము పశ్చిమమున బద్దిపోశమ్మగుడి గలదు శివరాత్రి తెల్లవారి నేను అందులోకిపోయి చూడగా రక్తపుకాలువలు పారుచుండెను. రెండోవైపు కల్లు కాలువ పారుచుండెను. రోజు వేల కోళ్ళు-గొర్రెలు తలలు నరుకబడుచుండును. ఈ గుడిలో కోడిని కోసిన ఏకుపైపలమమ్మ-గొర్రె మేకం కోసిన దానికి రెట్టింపు పన్ను.

శివరాత్రిరోజున ౧౫వేల జనము క్రిక్కిరిసియుండిరి, సాయంకాలము, దుమ్ము ఆకాశమువరకు ఎగిరెను. మంచినీళ్ల ఏర్పాట్లు లేదు, గోడలపై ఒక్కలో, తెనుగులో "చెప్పునీరు త్రాగరాదు" అని వ్రాసి యుండెను, అవితప్ప వేరే నీరు దొరకుట దుర్లభము. గ్రామవీధులు, మరిట్టు, చెరువుకట్ట అంతయు మలమూత్రములే, గుండములోని నీరు, చిన్న నీటి మడుగులో ఎనుబోతు పొరలిన ఎట్లగునో అట్లుండెను. జనులు దుకాణముపై చిదుకించి కొనితెచ్చిన ఇదే నీరు త్రాగుదురు. ఈ గుండంలో అన్ని రోగాలవారు. అన్ని నొప్పులవారు స్నానము చేయుదురు. గుడికంపు పెళ్లి ఇందులోనే కడుగుకొందురు. ఈ విషయమును ముందు మంచిపట్టుపెట్టుటకు చేయుటకవసరం.

ఇట్లు
ఎన్. హనుమరెడ్డి

హనుమంతరాయ షష్ఠి పూర్త్యుత్సవము

౧౩వ ఫర్వర్డి ౧౩౫౪వ, బుధవారం పగలు రెండుగంటలకు రెడ్డి వసతి గృహములో పై ఉత్సవపు కార్యనిర్వాహకసభ శ్రీ రాజా బహద్దర్ వెంకటరామారెడ్డిగారి అధ్యక్షతక్రింద సమావేశ మయింది. ఇతర కార్యములవలన శ్రీవారు వెళ్ళి పోవుటచే శ్రీ బూర్గుల రామకృష్ణారావు గారు అధ్యక్షత వహించి కార్యక్రమమును జరిపిరి, సభకు ౧౨ గురు సభ్యులు విచ్చేసిరి. ఈ క్రింది తీర్మానములు అంగీకరింపబడెను. -

(౧)షష్టి పూర్త్యుత్సవము ౩ మరియు ౪ అమర్దాదు ౧౩౫౪ వ (శుక్రశని వారములు) రెండు రోజులు హైద్రాబాదు నగరములో జరుపబడవలయును.

(౨)పైయుత్సవము ఈక్రింద చూపబడునటుల జరుప బడవలయును:-

అ. హైద్రాబాదు నగరములోను జిల్లాతాలూకా మరియు గ్రామములలోను సాధ్యమైనన్ని ఎక్కువస్థలములలో బహిరంగముగ షష్టిపూర్తి ఉత్సవములు జరుపబడవలయును.

ఆ. రెండు భాగములుగల షష్టి పూర్త్యుత్సవపు సంచిక నొకదానిని సిద్ధముచేసి ప్రచురింప వలయును. మొదటిభాగము శ్రీ హనుమంతరావు గారి జీవితమునకు సంబంధించినది, రెండవది వ్యాసావళికి సంబంధించినది, ఈ సంచిక ౧౫వ తేదు ౧౩౫౪ఫ నాటికి సిద్ధము కావలయును.

ఇ. ఈ సంచికను సిద్ధము చేయుటకై ఈక్రింది సభ్యులు గల ఉపసంఘమును నియమించడమైనది.

౧. శ్రీ సురవరం ప్రతాపరెడ్డిగారు (౨)శ్రీ ఆదిరాజు వీరభద్రరావుగారు (౩)శ్రీ కొమ్మరపు సుబ్బారావుగారు [౪]శ్రీ బిరుదు శేషయ్యగారు (౫) శ్రీ చలమచర్ల రంగాచార్యులుగారు (౬) శ్రీఅమనుమల్లి దత్తాత్రేయశర్మగారు. ఉపసంఘ సమావేశములు శ్రీ కొమ్మరపు సుబ్బారావుగారు

ఈ, సంచిక ౩౦౦ పుటలకు మెనుపవ కాకుండా ౨౦౦ పుటలకు తక్కువకాకుండా ఉండవలెను, ౫౦౦ ప్రతులు నచ్చు వేయించవలెను.

ఉ. వ్యాసావళియొక్క ౫౦౦ ప్రతులుసెట్టు వేయించవలెను, దానిలో శ్రీ హనుమంతరావు గారు వ్రాసిన వ్యాసములు మొదలగునవి ఉండవలయును.

ఊ. హనుమంతరాయ షష్టి పూర్త్యుత్సవ భవనము హైద్రాబాదులో నిర్మింపబడవలయును, దానికై తగుధనమును పోగుచేయుటకై ఈక్రింది వారిని ఉపసంఘముగా ఏర్పరచడమైనది.

కస్తూరిబా స్మారకనిధి వినియోగము

వార్ధా ఫిబ్రవరి ౧౭

కస్తూరిబాగాం రాష్ట్రీయ కార్యకర్తల సభ శ్రీమతి సరోజినీదేవి అధ్యక్షతలో ఉపవాసదీక్షలో జరిగినది. గాంధీమహాత్ముడు యీసభలో మాట్లాడుచు సమావేశములో ఉద్ధరణ కార్యమును కొనసాగింప వలయుననియు ముందుకు రానున్న స్త్రీసేవకులు జరుపనున్న కార్యక్రమ వారికి ననుసరించి విద్యావంతులైన స్త్రీలు ఎన్ని గ్రామములందు ప్రచారము క్రమములైన చేయుటకు పనిచేయవలయుననియు ఉద్బోధించిరి.

సభకు పదిహేను రాష్ట్రములనుండి ప్రతినిధులు వచ్చియుండిరి. స్త్రీకార్యకర్తలుగూర్చి చాలమంది యుండిరి నిధిని వినియోగించు విషయమున కేంద్రసంఘం ఎనరు రాష్ట్రీయ సంఘముల కును యుండు సంబంధమునుగూర్చి చర్చలు జరిగెను. తుదకు వారు. కార్యనిర్వాహక వర్గము వారికి గ్రామోద్ధరణ ఉత్తర్వులను తయారుచేయుటకు నుండు సూచించి గావించిరి, అందు మొదటిది గ్రామోద్ధరణ కార్యకర్తలకు ప్రాథమికశిక్షణ రెండవది, మంత్రసానిపని శిశుపోషణల శిక్షణ, మూడవది రెండవదశ ప్రత్యేకకార్యనిర్వహణమునకు అర్హులగువారి శిక్షణ.

కస్తూరిబానిధి సంఘమునకు సంగీకరించినవారు యీసూచనల అవసరమగు సేవాగ్రామములో యీశిక్షణలు ఏర్పాటు చేసెదనని చెప్పియుండిరి.

(౧)శ్రీ రామకృష్ణరెడ్డిగారు (౨)శ్రీ అక్కిరెడ్డి ... (౩)బూర్గుల రామకృష్ణారావు గారు (మహబూబ్ నగర్) (౪) శ్రీ నారాయణరావు స్వామిగారు(౫) ... (౬)శ్రీవెంకట గారు(౩)జగన్నాథం ... శ్రీ రావి నారాయణరెడ్డి (౮)శ్రీమతి ... గారు (సికింద్రాబాదు) దేశాయి శ్రీ ... ఉపసంఘసమావేశకులు శ్రీ ... లాంగాపురం ... వీరికి అవసరమయ్యేవారు సభ్యులుగా చేర్చుకొనుటకు అధికారమియ్యబడినది. జిల్లాల యందు ... ఉపసంఘముల నేర్పాటు చేయుటకు అధికారమియ్యబడినది. (౩) ధనమును పోగుచేయుటకు రసీదుల సిద్ధము చేయుటకు నిశ్చయింపబడినది.

కొ. సుబ్బారావు.

గోలకొండ పత్రిక

తారణ సం ఫాల్గుణ శు॥ ౧౧ గురువారము

తెలంగాణా చెలికలు

తెలంగాణా చెలికలనుగూర్చి యిది వరలో చర్చించినాము. వాటిని వృద్ధిచేయుటకు వీలున్నదా లేదా? దీని జవాబును మన వ్యవసాయశాఖవా రియ్యవలసినవారై యున్నారు. వీలున్న దని మేమంటున్నాము. మా అభిప్రా యము వ్యవసాయశాఖవారి అభిప్రాయ మువలె శాస్త్రీయమైనదిగా ఉండనేరదు. కాన మాఅభిప్రాయాలలోని లోపాలను వారు సవరించి వెల్లడించుబాధ్యతగలవారై యున్నారు. ఈసంవత్సరములో ఈ క్రింది సూచనలను మేము చేయుచున్నాము.

౧. ముల్కీభాషలో విరివిగా ప్రచారము చేయవలెను. బ్రిటిషిండియాలో ఈ పని చక్కగా జరుగుతున్నది. ఆ విధానాన్ని మనవారున్నూ అవలం బింపవలెను. మన వ్యవసాయశాఖ వారు ముల్కీభాషలలో చేయుప్రచా రమును మాకున్నూ పంపుతూ వుం డినయెడల బాగాతోడ్పడగలము. పల్లెలలో మేలైన పనిముట్లు విధిగా సప్లయిచేసి [illegible] వాడుకొనునట్లు చేయవలెను. తెలంగాణాలోపని ముట్ల లోపము చాలాగలదని తెలిపినాము. మరల వివరించుట అనవసరము.

రకీభూములపైపన్ను తగ్గించవలెను. బ్రిటిషిండియాలో రేట్లప్రకారం పన్ను కొనవలెను. పటిపన్ను ప్రత్యేకించవ లెను. రైతులను నీరుదీసుకొనుటకు నిర్బంధించరాదు. నిర్బంధించ కుంటే సర్కారుకు నష్టంవస్తుందంటారేమో? నిర్బంధించితే రైతులకు నష్టంవస్తే సర్కారిస్తారా? పన్నులు లాభాలపైన తీసుకొనుట శాస్త్రీయపద్ధతి. నష్టంపై పన్ను తీసుకొనుపద్ధతి ప్రపంచములో ఎక్కడాలేదు. రానిప్రాంతబావుల క్రింది భూములపైనమాత్రం మనవద్దకలదని చెప్పవలెను.

మనదేశంభూములు నిస్సారమైపోయి నవి. ప్రపంచములోని దేశాలన్ని మనకంటే ఎక్కువ పండిస్తున్నవి, తుదకు చీనాలోకూడా మనకంటే రెం డంతల పంటలను ప్రతియెకరములో పండిస్తున్నారు. ౧౯[illegible]లో వివిధదే శాలలో ఈక్రిందివిధముగా పంటలు పండినట్లు నిపుణులు అంచెనావేసినారు.

దేశం	ఎకరాకు పండినపేర్ల గోధుమలు	ఎకరాకు పండినశేర్ల బియ్యం
ఈజిప్టు	[illegible]	[illegible]
జపాన్	[illegible]	[illegible]
యూ.యస్.ఏ.	[illegible]	[illegible]
చీనా	[illegible]	[illegible]
ఇండియా	[illegible]	[illegible]

"మనహిందూస్థానంలో ఇంకెక్కువ పంట ౧౯[illegible]లో పండింది. అప్పటి నుంచి యిప్పటికెంతో వృద్ధిఅయింది. పూనావ్యవసాయ ప్రదర్శనం వస్తారే [illegible] ప్రముఖ, ఈదేశం [illegible] వరకు [illegible] వెళ్లిం[illegible] చేయు. [illegible]లో ఖిన్నగా ఉం- డునని హైస్రాయిలని - [illegible] వస్తారే విత్తనం - (Stud Bulls) అని [illegible]కరించిన [illegible]. ఇంతవర్తించు [illegible] రాజ్యంగా [illegible] [illegible] ఇదేగతి ఉంటుందా. [illegible] [illegible] పూనాప్రదర్శనంపై [illegible]. విత్తనంపై [illegible] గారుఎవచ్చిపోయిన [illegible] "[illegible]" ఉమ్మపెట్టంగ ఉన్నమటిపోయి" [illegible]

సూబా	౧౯౩౮లో సేద్యమైనదానికి	౧౯౪౧లో సేద్యమైనదాని
బొంబాయి	[illegible]	[illegible]
బెంగాల్	[illegible]	[illegible]
సి.పి.	[illegible]	[illegible]
బెంగాలు	[illegible]	[illegible]
బీహారు	[illegible]	[illegible]
సి.పి.	[illegible]	[illegible]

ఇకవరిపంట చిత్తగించండి - అంతటా క్రమంగా పంట క్షీణించి నది. కావునమన హైదరాబాదు లోని తెలంగాణా పరిస్థితులు చక్కబర చుటకు ఎరువులు అవసరమనుట స్ప ష్టం. పేదలు పిడకలు చేయుటను శిక్షించునట్టి శాసనం చేయవలెను. సర్కారువారు ఎరువులను సప్లయి చేయవలెను. అమ్మోనియా సల్ఫే టు యంత్రాలయాన్ని స్థాపించవలెను [illegible] సంస్థానము వారు స్థాపిస్తున్నారు. మనం ఇ పిరిటక్ క్రెమికల్ ఇండస్ట్రీసు అను ఇంగ్లీ షుకంపెనీకి సలాములను [illegible] ప్రభుజాతి వారను ఇత్తెహాదుల్ ముస్లిమీన్ సంఘమువారుఅనర్ మలిక్ అను మంత్రాన్ని హిందువులం పద్ద వ్యంచుటకు మానుగా ఇట్టి విషయాలలో ఆమంచేస్తే బాగుం టుంది.

ఇప్పుడు హిందూస్థానములో ఇం చుమించు [illegible]కోట్లు ఎకరాల భూమి సేద్య మౌతుంది. [illegible] పంట పండవలె నంటే ప్రతి ఎక రానికి [illegible]పేర్ల అమ్మోనియా సల్ఫేటు అనుయెరువును వేయవలె ను. కన్ని మము [illegible]కోట్ల టన్నులైన దేశాని కంతా కావలెను. ఇప్పుడు బ్రిటిషిండియా ప్రభుత్వము వారు [illegible]కోట్లువ్యయము చేసియంత్రస్థాపన చేసి ఏటేట [illegible] లక్షటన్నుల అమ్మోనియా మాత్రమేసిద్ధము చేయు చున్నారు. కావునమన హైద్రాబాదు కొరకు యంత్రం చాలాఅవసరమనివేరుగా చె ప్పనవసరంలేదు.

౨. హిగ్గిన్ బాటంఅను అమెరికా పెద్ద మనిషి అలహాబాదులో [illegible] చేసి యుటీవలనే అమెరికాకువెళ్ళెను పత్రికలలోవార్త వచ్చెను. అతను ఎం దుకు పనికిరాని పర్రలను. [illegible] [illegible] చెలకలను. ఎప్పుడున్నూ [illegible] భూమిని తీసుకొని టన్నో ఉత్తమమగు పంటపండించి చూపించినారని వ్రాసి నారు. అట్లయితేమన తెలంగాణాచెలి కలకు కూడా మోక్షం కలుగుతుంది అని స్ఫురించినది. మనప్రభుత్వం [illegible] అలహాబాదు పద్ధతులేమో [illegible] [illegible] దానిప్రకారం [illegible] [illegible] [illegible] [illegible] [illegible] ఇవిమేము చేయవలసిన [illegible] [illegible]

సంస్థానాధీశుల సభ సమావేశం

[illegible]

[illegible]

[illegible] [illegible] [illegible] సంస్థానాధీశ్వరుల సభయొక్క మధ్యవర్తిని [illegible] [illegible] [illegible] [illegible] [illegible]

హైద్రాబాదులో సెకండరీవిద్య

హైద్రాబాదులో సెకండరీవిద్య ఏ భాషద్వారానే గఱపవలెను

రచయిత: ఆనందకృష్ణ వాఘ్మారే

క్రీ. శ. ౧౯౧౫కు పూర్వము హైద్రాబాదుసం స్థానములోని విద్యావిధానములో, ఉన్నతవిద్య: మా ధ్యమికవిద్య గఱపుటలో రెండుపద్ధతులు అవలంబ లో నుండెను. ఒకటి ఉర్దూభాషద్వారా. రెండవది యూంగ్లభాషద్వారా జరుపబడుచుండెను.

మొదటిరకపు పాఠశాలలకు "దరుసియా" పా ఠానియా, మరియు దారులులూం' అనుపేర్లుండెను. ఈపాఠశాలలయందు మహమ్మదీయ సంస్కృతికి, ఇస్లాంగ్రంధములకు ఎక్కువ ప్రాధాన్య మిచ్చుచుం డిరి. ఈపాఠశాలల విద్యార్థులు "మున్షీ, మౌలవి" మున్నగు ప్రాచ్య భాషాపరీక్ష లిచ్చుటకు అవకాశ ముండెడిది. ఈపరీక్షల యేర్పాటులు పద్ధతులను వారేచేయుచుండిరి మరియువాటిని ప్రభుత్వోద్యోగ ములకై యంగీకరించిరి. ఈపాఠశాలలో జదువు వి ద్యార్థులందరు దాదాపు మహమ్మదీయులైయుండిరి అది సహజమైన విషయమే.

రెండవరకపు పాఠశాలను మాధ్యమికపాఠశాలలు ఉన్నతపాఠశాలలు మరియుకళాశాలలని యనుచుం డిరి. ఇందలివిద్యార్థులు మద్రాసు విశ్వవిద్యాలయపు ఎచ్. ఎస్. ఎల్. యింటరు బి ఏ పరీక్షలకీయ బో వుచుండిరి ఈపాఠశాలలలో గఱపబడు విద్య వ్యవ హారమున కుపయోగపడునదై యుండెను. ఇందలివి ద్యార్థులందరుదాదాపు మహమ్మదీయేతరులైయుండిరి.

ఇట్టిరెండుపద్ధతులుండుటచే మహమ్మదీయవిద్యా ర్థులకు రెండిటిలోనేది యిష్టమైన నదియే యవలం బించు స్వేచ్ఛాస్వాతంత్ర్యము లుండెను కాని మహ మ్మదీయేతర విద్యార్థులుమాత్ర మాంగ్లభాషలో విద్య నేర్చుకొనుట తప్పనిసరియైయుండెను.

దీనిపరిణామముగా విద్యార్థులసంఖ్య తగ్గిపోయెను. ప్రజలు నడుపుచుండిన ప్రైవేటుపాఠశాలలు నానాటికి తగ్గిపోయెను. హిందువులలో జదువుకొనువారుగూడ తగ్గిపోయిరి, మహమ్మదీయులలో నట్టిసంఖ్య హె చ్చెను. క్రీ. శ. ౧౯౧౧ లోని జనాభా నివేదికలో నిట్లు వ్రాయబడినది.

"౧౯౦౧లో ప్రాథమిక పాఠశాలలో [illegible] గురు విద్యార్థులుండిరి. కాని ౧౯౧౧లో [illegible] మాత్రమే. పదిసంవత్సరముల పూర్వముకంటె నిపు డెందరో బాలబాలికలు విద్యను మానమైపోయినారు. విద్యావిధానముయొక్క పునాదియే వదలింపబడిన ట్లున్నవి. అందలిదోషము లెట్టివైననేమి: అక్షరా స్యత నెక్కువచేయుట కేర్పడిన పూర్వాతనవిద్యా విధానము నానాటికి క్షీణించిపోవుచున్నది. అయిన ప్పుడు దానికి బదులు తగిన క్రొత్తయేర్పాటులుగూడ కావింపబడలేదు. ప్రభుత్వమువారిపాఠశాలల సంఖ్య చాల మందగతిని వృద్ధిచెందుచున్నది. ప్ర జలనడుపు ప్రైవేటుపాఠశాలలు త్వరత్వరగా నంత మొందుచున్నవి.

మహమ్మదీయుల జనసంఖ్యయొక్క పెరుగు దలకంటెను వారిలో జదువుకొనుచున్నవారిసంఖ్య మిక్కిలి హెచ్చినది. హిందువుల జనసంఖ్య పెరి గిన [illegible] హెచ్చినను వారిలోనిఅక్షరాస్యుల సంఖ్య తగ్గినది.

పాఠశాలలసంఖ్య యీక్రిందివిధముగా తగ్గినది.

సంవత్సరము		మొత్తము పాఠశాలలు
క్రీ. శ.	[illegible]	[illegible]
"	[illegible]	[illegible]
"	[illegible]	[illegible]

అక్షరాస్యులసంఖ్య దిగువరీతిగా తగ్గనది

సంవత్సరము	ప్రతి ౧౦౦౦కి అక్షరాస్యులసంఖ్య
క్రీ. శ. [illegible]	[illegible]
" [illegible]	[illegible]
" [illegible]	[illegible]

ప్రతి వెయ్యింటికి అక్షరాస్యులసంఖ్య

సం॥రము	హిందువులు	మహమ్మదీయులు	వ్యత్యాసము
క్రీ.శ. [illegible]	[illegible]	[illegible]	[illegible]
" [illegible]	[illegible]	[illegible]	[illegible]

ఇట్టి సందర్భములో ప్రభుత్వమువారు చేసినదే మనగా మేహ్దీ [illegible] గారిని, విద్యావిషయమును విచారించి యేదైన యుపాయమును సూచించుటకై నియమించిరి. వారి సూచనను ననుసరించి విద్యా విధానముతో మార్పు గావింపబడెను. ఆదేశమున ఉర్దూద్వారా జరుగు విద్యావిధానమందలి మతసం బంధమును తొలగించి దానికి ఆధునిక స్వరూప మిచ్చుండెను. అంతేగాక హైదరాబాదు సికింద్రాబా దులలో తప్ప, సంస్థానమందటను ఆంగ్లభాషలో జరుపబడు విద్యావిధానమును యీ క్రొత్త ఉర్దూ విధానములోనికి మార్పివేయబడెను. దీనివలన జరి గినదేమి:

మహమ్మదీయ విద్యార్థులయొక్క ప్రాథమిక విధానముతో [illegible] మాతృభాషద్వారా [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] ఆంగ్లభాషయు [illegible] [illegible] [illegible] [illegible] [illegible] విద్యావిధానముద్వారా [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] (మహమ్మదీయ విద్యార్థుల [illegible]) [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] మహమ్మదీయేతర విద్యార్థులు [illegible] [illegible] [illegible] [illegible] [illegible]

మాతృభాషలో విద్య నేర్చుకొనువారును, మాతృ భాషలో కాక యితరభాషలో విద్య నేర్చుకొనువారును ఒకేచోట కూర్చుండవలసిన అసమానస్థితి యేర్ప డెను. కొందరికి తమ మాతృభాషలో విద్య గఱపి కక్కునవారికి అట్టి హక్కును నిరాకరించడం గొప్ప అన్యాయము. ఇట్టి అన్యాయము పురాతన విద్యావిధా నములోగూడ లేకపోలేదు. కాని క్రొత్త విధాన మును తొలగించకపోవుటయేగాక తమ మాతృభాష ద్వారా విద్యార్జనము చేయు హక్కుగలవారిని. అట్టి హక్కు నిరాకరింపబడినవారిని యొకచోట చేర్చు టచే పరస్పర ద్వేషభావములు వృద్ధిపొందుట కవ కాశము గలిగినది. అందుచేత నేడు మన పాఠశాల లలో కనబడు దృశ్యమేది: ఒకడు సంతోషముగా తేలికగా తన మాతృభాషలో విద్య నేర్చును. గొప్ప ఆశలను, ఆదర్శములను దృష్టిలోనికి తెచ్చుకొని సుఖ స్వప్నములలో మునిగితేలును. కాని అతని ప్రక్కనునే మరొకడు ప్రయాసపడి ఉర్దూ నేర్చియు చింతల పాల్పడి నిరాశతో క్షీణించును. ఇది ఐక్య తకు దారి తీయదు. సమానత్వం సహకారము ద్వారానే ఐక్యత వస్తుంది. ఎట్టి శ్రమచేయక నృత్య గానములలో మునిగితేలు జాగీరుదార్లు, మనసబుదార్లు మరియు ప్రాణము పోవువఱకు ముప్పదిప్పులు పడియు కడుపునకు కూడు, కట్టుటకు గుడ్డలేక కృశించు శ్రమజీవి, ఒక గ్రామములో కాదు. ఒక వీధిలో నున్నంతమాత్రమున వారిలో సమానభావము, ప్రేమ జనించుటకు వీలున్నదా: ప్రేమ, సహకార భావము నిజమగు సమానతలో నుద్భవించును. అస మానత్వములోనుండి అంకురించునవి అసహకా రత, అసూయ, ద్వేషములు.

ఈ క్రింది సంఖ్యలేమి చాటుచున్నవో చూడుడు

౧. సంస్థానము అక్షరాస్యతలో వెనుకబడినది.

	౧౦౦౦కి అక్షరాస్యులసంఖ్య ౧౯౪౦, ౧౯౪౧
తిరువాన్కూరు	[illegible]
కొచ్చిను	[illegible]
బొంబాయి	[illegible]
మద్రాసు	[illegible]
మైసూరు	[illegible]
మధ్యప్రాంతములు మరియు బీరారు	[illegible]
హైదరాబాదు	[illegible]

౨. ప్రతిశతి [illegible]మందిబాలురుపాఠశాలలకుపోరు.

క్రీ. శ. ౧౯౪౧ లో పాఠశాలలకు పోవు యీడు గల బాలురసంఖ్య సుమారు [illegible] లక్షలుండెను, పాఠశాలలకు పోవువారి సంఖ్య $1\frac{1}{4}$ లక్షలు మాత్ర మే ప్రభుత్వమువారింత వఱకు [illegible] లక్షలలో [illegible] లక్షలకన్న ఎక్కువ విద్యార్థులకై విద్యను ఏర్పాటు చేయజాలకపోయిరి. ఇది సుమారు ౧౦౦కి [illegible] చొప్పున లెక్కకు వచ్చును.

బరోడా మరియు తిరువాన్కూరు సంస్థానము లలో బడికి పోదగిన [illegible] గురుబాలురలో [illegible] మంది చదువుచున్నారు. కాని మన సంస్థానములలో [illegible]గురిలో ముగ్గురే.

౩. మన సంస్థానములో పాఠశాలల సంఖ్య తగ్గి పోయినది.

సంవత్సరము	మొత్తము పాఠశాలల సంఖ్య
క్రీ.శ. [illegible]	[illegible]
" [illegible]	[illegible]

౪. నూటికి [illegible] మంది బాలురు పాఠశాలలో చదువుట మానుకొందురు.

సంస్థానములో ౧౦౦కి [illegible] మంది మాత్రమే పాఠశాలలకు పోవు విషయము పైన విశదమైనది. అందులోగూడ మరల ౧౦౦కి [illegible] మంది ప్రాథ మిక విద్య నేర్చు స్థితిలోనే చదువు మానివేసెదరు. విద్యార్థులకు విద్యాలయములలోని చదువవలెన శ్రద్ధ అభిరుచి లేదని దీనినిబట్టి విశదమగుచున్నది. దీనికి కారణము ప్రధానముగా విద్యా విధానములోని లోప ములు, పాఠ్య క్రమములోని దోషములు. ఉపాధ్యా యుల అల్పసంఖ్య, వారి అల్పజ్ఞానము అభిరుచి లేకనే మహాప్రయాసపడి, ఉర్దూ మిడిలు వఱకు చదివిన ఉపాధ్యాయులు విద్యార్థులలో సంతోషము ఉత్సాహము, అభిరుచినెట్లు కలిగింపగలరు. అందు లోను జవాబ్దానీ (భాషా పరిచయ) పరీక్ష నిచ్చిన ఉపాధ్యాయుండిన నింక అడుగనక్కఱయే లేదు. అందుచేతనే కాలేజీలు ౧౯[illegible]లో మొదటి తరగతిలో [illegible] విద్యార్థులు ప్రవేశించి యుండగా వారిలోనుండి ౧౯౪౦-౧౯౪౧ లో నాలు గవ తరగతిలోకి [illegible] విద్యార్థులు మాత్రమే వచ్చిరి. [illegible] లో [illegible] విద్యార్థులు ప్రాథమికవిద్య స్థితిలోనే విద్యనాపివేసిరి. తిరువాన్ కూరు సంస్థానమందు ౧౯[illegible] లో మొదటి తరగతిలో [illegible] విద్యార్థులుండిరి. మరియు ౧౯౪౦-౪౧ లో నాలుగవ తరగతిలో [illegible] విద్యార్థులుండిరి. కారణమేమనగా నచ్చట ప్రతి బాలుడు మాతృభాషలో విద్య గఱపుట దవకాశ ముండుటయే. అట్టి స్వతంత్ర హక్కు హైదరాబాదు లోలేదు. అక్కడ [illegible] [illegible] [illegible] పొందగలుగుదురు. వారు విద్యార్థుల భారమును తగ్గించి వారిలో స్ఫూర్తి అభిరుచి కలుగచేయగలు గుదురు. కాని హైదరాబాదులో సాధ్యముగాదు.

౫. సెకండరీ విద్యలోగూడ మనమే వెనుకంజ

క్రీ. శ. ౧౯౪౦—౪౧

సెకండరీ పాఠశాలలు అందులో విద్యార్థులసంఖ్య

[illegible]	[illegible]	[illegible]
మధ్యప్రాంతములు	[illegible]	[illegible]
హైదరాబాదు	[illegible]	[illegible]

తిరువాన్కూరులోని జనాభా హైద్రాబాదు జన సంఖ్యలో మూడవభాగము మాత్రమే యున్నది, మరియు ఆదాయము అంతకంటె స్వల్పము, అయినను అచటి సెకండరీ పాఠశాలలు మరియు విద్యార్థులు హైద్రాబాదుకంటే నాలుగు మరియు ఆరు రెట్లు అధికముగా నుండుట యెట్లు సంభవించి నది: అచటి ప్రభుత్వమువారి ఉద్దేశ్యము, విద్యావిధా నముయొక్క ఆదర్శముదీనికి కారణములు మన సంస్థానములో దానికి వ్యతిరేకముగానున్నవి. ప్రభు త్వమువారికి ప్రజలు జదువుపాఠశాలలనిన ఆమిత భయము, అట్లుకానిచో సెకండరీ స్కూలుకు మాత్ర మే [illegible] వ్యయమెట్లగును. తిరువాన్కూరులో [illegible], బరోడాలో [illegible], మధ్యప్రాంతములో [illegible] మాత్రమే వ్యయమగుచున్నవి. ఆప్రాంతము లలో వలెయిచట గూడ ప్రభుత్వమువారి యీ విద్యా వ్యయములో కొంతభాగము ప్రజలు నడిపేవిద్యా సంస్థల మీద పడనీయరు. సెకండరీ పాఠశాలలు లేని ప్రదేశములలో ప్రజలు ప్రత్యేకముగ పాఠశాలలు స్థాపించినతరువాత గూడ ప్రభుత్వమువారు ఫీజు తక్కువ పెట్టిననేమి: ఖర్చులు ఎక్కువ భరించుచు పాఠశాలలు పెట్టుటయు, ప్రభుత్వమువారి విద్యాలయ ములు స్థాపింపబడిన తోడనే ప్రజల యొక్క విద్యా లయములు తీసివేయునట్లు షరతు పెట్టుటయు అట్టి సంస్థయొక్క పాలకుల దగ్గర లిఖిత పూర్వకముగ తీసుకొనుటయు ఏల జరుగవలెను. ఇట్టి కట్టుదిట్టము లలో హైద్రాబాదు సంస్థానమందలి సెకండరీ పాఠ శాలలు వృద్ధి జేయకపోవుట ఆశ్చర్యము కానేరదు. ఇది పరభాషాద్వారా విద్య గఱపు ప్రజాసంస్థలకథ.

హైద్రాబాదు ప్రభుత్వ మనుసరిస్తున్న ప్రస్తుత విద్యావిధానమువలన అందులో ముఖ్యముగ సెకం డరీ పాఠశాలలందరకైన ప్రజల మాతృభాషలో విద్య గఱపడాన్ని అధిక సంఖ్యాకులకు నిరాకరించడం వలన ఎట్టిఅధ్వాన్న ఫలితములు గలిగినవో యీక్రిం ది సంఖ్యలు రుజువు చేయుచున్నవి, ఈ రాష్ట్రములో హిందువులు ప్రతిశతి [illegible]యు, మహమ్మదీయులు ప్రతిశతి ౧౦ మంది యున్నారు.

౬. ఇదిగో యీ అసమానత చూడండి.

౧౯౪౦—౪౧	హిందువులవి	మహమ్మదీయులవి
ప్రాథమిక పాఠశాలలు	[illegible]	[illegible]
మాధ్యమిక "	[illegible]	[illegible]
ఉన్నత "	[illegible]	[illegible]
స్పెషల్ "	[illegible]	[illegible]

౭. ఇదిగో బాలికల విద్యార్జనము.

౧౯౪౦—౪౧	హిందువులు	మహమ్మదీయులు
ప్రాథమిక పాఠశాలలు	[illegible]	[illegible]
మాధ్యమిక	[illegible]	[illegible]
ఉన్నతపాఠశాలలు	[illegible]	[illegible]
ఉస్మానియా "	[illegible]	[illegible]
స్పెషల్ "	[illegible]	[illegible]

యావద్భారతదేశముయొక్క ౧౯[illegible]లోని జనా భానుబట్టి చూడ ౧౦౦౦కి హిందువులలో [illegible], మహమ్మదీయులలో [illegible], అక్షరాస్యులు. కాని హైద్రాబాదులో [illegible] హిందువులు ౧౦౧ మహ మ్మదీయులు. స్త్రీలు మాత్రమే చూచితే హిందూదేశ ము మొత్తముపై హిందువులు [illegible] మహమ్మదీయు లు [illegible] హైద్రాబాదులో వారి సంఖ్య క్రమముగా [illegible] మరియు [illegible].

౮. ఈ వ్యత్యాము హెచ్చుచునే యున్నది.

నూటికి అక్షరాస్యులసంఖ్య

సంవత్సరము	హిందువులు	మహమ్మదీయులు	వ్యత్యాసము
క్రీ. శ. ౧౯[illegible]	[illegible]	[illegible]	[illegible]
" ౧౯[illegible]	[illegible]	[illegible]	[illegible]

కొందరికి మాతృభాషలో విద్యనేర్పుట, మరి కొందరికి అట్టి అవకాశము కల్పించకుండుటయే దీనికి కారణమువదా?

అందుచేత నందరికిని సెకండరీ విద్యవరకును మాతృభాషద్వారా విద్య గఱపండి. జాతి భేదములను విద్యార్థులలో దృఢపడుచున్న అసయాస భావము లను రూపుమాపండి.

పండిత నెహ్రూ, పంత్ గార్లకు జైలుమార్పు

లక్నో ఫిబ్ర ౧౦

అహమదునగర్ జిల్లాలో నిర్బంధింపబడియున్న పండిత నెహ్రూ, శ్రీగోవిందవల్లభ్ పంత్ ఆచార్య కృపాలినీ: నరేంద్రదేవుగార్లను మధ్యరాష్ట్రములం దుంచరి జైలెల్లిజైలుకు మార్చనున్నారని ఒకవ ర్తలి యిచ్చట బాగా ప్రబలిపోయింది. వీరందరికి అవసరమగు అనుకూలములు జైల్లలో జరిగినవని గూడా అనుకొంటున్నారు. గోవిందవల్లభ్ పంత్ గారికి కొంచెము శస్త్రచికిత్స అవసరమున్నదనీ. దానికొరకై వారికిష్టమువచ్చిన డాక్టరును ఏర్పాటు చేసుకొనుటకు ప్రభుత్వమువారు ఒప్పుకొన్నట్లున్న తెలుస్తున్నది. అధికారవర్గాలనుండి పంత్‌గారు అస్వస్థతా కారణమున విడుదలగూడ గావింపబడ వచ్చునని కొన్ని వినబడుచున్నది. కాని యీవిష యమును నిశ్చయముగా ప్రభుత్వ అధికారులెవ్వ రూ ధృవపరచలేదు.

నిజాంరాష్ట్ర ఆంధ్రమహాసభ హైద్రాబాదునగర సంఘప్రకటన

[illegible] వ తరీఖు సోమవారం సాయంకాలం [illegible] [illegible] [illegible] [illegible] రెడ్డిహాస్టల్ [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] ఎన్నికలు జరుగును. మహాసభ హైద్రాబాదు నగర ప్రతినిధులందరు వచ్చి పాల్గొన ప్రార్థన.

[illegible] రామేశ్వరరావు
హైద్రాబాదు నగరసంఘ
[illegible] కార్యదర్శి అధ్యక్షుడు

గోలకొండ పత్రిక

Golkonda Patrika

Vol 19 No 80 | *Published on every Monday and Thursday, Hyderabad-Dn*

21 - 2 - 45

వెర్రివెంగళప్ప కవిత

పాలకరువు.

గోమాతను పూజించే ఈ పుణ్యభూమిలో ఈ సనాతనధర్మ రాజ్యములోనే ప్రపంచములో ఎక్కడ లేని పాల కరువు ఏర్పడింది. ప్రపంచములో అంతటా ఆవులను కోసుకొని తింటారు. అట్టాంటి దేశాలలో ఆవు ఎక్కువ పాలిస్తున్నది. హిందూస్థానీ ఆవు సగటున దినానికి ౧ శేరు పాలు ఇస్తుంది. హాలెండుఆవు పదింపావుసేర్ల పాలిస్తున్నది. ఇంగ్లీషుఆవు ఏడున్నర సేర్లిస్తున్నది. స్విట్జర్లెండు ఆవు ౭ సేర్లిస్తున్నది. మనదేశములో ౨౦ కోట్లబర్రెలు ఆవులున్నవి. అవన్నీకలసి యింత పాలిస్తవో అంతపాలు అక్కడిదో రెండున్నరకోటి పాడిపసులు పాలిస్తున్నవి. ఈ విషయాన్ని ముఖ్యంగా సనాతనులు గమనించిన గోమాతకు పుష్టి కలిగించి పాడి సంపదను వృద్ధిచేయుటకై నడుము బిగించవలెను. ఊరక సంస్కారులను ఒకవిధ్ధ ధర్మశాస్త్ర శ్లోకాలతో తిట్టుతూ ఉండే మన గోమాత దినదిన ఒక దిక్కు ఎండిపోతూ ఉన్నది.

సంస్కారులపైన నడుము బిగించి ధర్మసింహము అనే బిరుదుపట్టి ధర్మశాస్త్రం అనేకత్తి బట్టి ధర్మయుద్ధం చేసేదానికి సనాతనులు సదా తయారుపుతారు కాని గోమాతను గొంతు కోస్తుంటే దినం ఈ పుణ్యభూమిలో నేంగొడ్డిగోవుల వలాహారానికిగాను వధ అవుతూవుండే యేమిన్ని అనరు.

ఈమధ్యబొంబాయిలో ప్రభుత్వంవారుమంచిమంచిపటాలు వ్రాయించి హైకమిషనర్లుల్లో ప్రకటనలు వేస్తున్నారు. ఒకదానిలో ఆపాలు ఆపిల్లవానికూడా సుమా పెద్ద వాడవు సిప్ర మున్నదాను. అను పటం వేయించినారు. అది ముచ్చటగాఉంది. ఇంకోపటంలో ఏమోయ్ దావా నేను ఇప్పుడు టా. కాఫీలో పాలు లేకుండా త్రాగుతున్నా తెలియదా అని నిరూపించినారు అదికూడా పసందుగాఉంది. ఇంకోపటంలో అట్లా చేస్తే ఏంలాభం అని పొయ్యిమీద పొంగి పొయ్యే పాలపటం బలే మజాగా చూపించినారు. ఇవన్నీ నేను చూచినప్పుడంతా ఇంకో పటం [illegible] అని ఎదురు చూస్తూ ఉండినాను. ఇంతవరకు రాలేదు. ఆవుగొంతుమీద కత్తిపెట్టి ఒక ఓ కసా

యి మాంసం వలాహారం చేసేవారిని కూర్చోబెట్టి పాలదుత్తలుత్త వాక్కు దిక్కు పెట్టి అమ్మా పాలుతాని లంబ యేద్చే పిల్లలను తల్లుల కాళ్ళచుట్టు పెనవేసి ఆ తల్లులు ఆ వలాహారం వారివిక్కు ఏడుస్తూ చూస్తున్నట్లు ఒక పటం వ్రాస్తే యెట్లుంటుంది.

బొంబాయిలో పాలు హోటళ్ళకు అమ్మరాదని శాసించినారట. అందుపై మొన్న ౩౦౦ మందిముంది పాలను పాలవాడు తక్కువ ధరకు అమ్మలేక కోపంవచ్చి వీధిలో కచ్చేరిముందు పోసిపోయినారట. అట్లా చేస్తే కచ్చేరివారికి కనికరం వస్తుందనుకొన్నారేమో! ఈ దృశ్యంలో ఒక రహస్యం బయటపడింది. హోటళ్ళ మూలాన పాలధర పెరిగింది. కాన బొంబాయి ప్రభుత్వంవారుచేసిన పని శ్రేష్ఠమైనదని అంటాను మన హైద్రాబాదులో ౩౦ ఏండ్ల నాడు ఒకేఒక హిందూ హోటలుండేది. మానవ రావు అనే మధ్వరావ్ ఆఫీసు యెదుట ఒక బంగ్లాలో హోటలు పెట్టియుండెను. అతని యిల్లాలు కాదు. పాణినీయ ప్రోక్తముగా పాణిగృహీత-చక్కని చేసు లలో మట్టివాసన వచ్చే కాఫీ యిస్తూవుండేది ఇప్పుడు ఏనూరు చూచిన అయ్యర్ హోటళ్లే పాలఘాటు, ఉప్పనపల్లి, కుంభకోణం, నుండి వచ్చినారు పాపం! వారికుండే సాహసంలో వారి వ్యాపారశక్తి వారి సంపాదన వటిమలో సహస్రాంశముకూడా ఆంధ్రులకు లేదుకదా! తెలంగాణా యింతటికీ ఒక్కటైనా మున్సిపలైన ఆంధ్రహోటలుండదాదా? మీమంచిపని పుణ్యం మామీ! నీపేరునుకూడా అయ్యరు ముంది వేసికొందా! శాంతం పాపం! ప్రశాంతం మహాపాపం!! కుదరు చెప్పవోయించేమంటే మన హైదరాబాదు ప్రభుత్వంవారుకూడా హోటళ్ళకు పాలు బంద్ అని శాసించవలెను. లేకపోతే మన పిల్లలు పాలులేక మనం పిండితో ఆఘోరిస్తాము.

ప్రజాహిత గ్రంథాలయ ప్రారంభోత్సవము

హనుమకొండ తా॥ వరంగల్

౧౪, ఫర్వరి ౧౯౪౫.

నేడు గురువారం ౫గంటలనుండి ప్రజాహిత గ్రంథాలయప్రారంభోత్సవము జరుపుటకు వరంగల్ జాతీయపక్షమువారు నిర్ణయించిరి కాని ఆరుగంటలకు అధ్యక్షులవారు ఇతరనాయకులు వరంగల్‌నుండి విచ్చేసిరి వారందరిని బాండుమేళములతో ఎదుర్కొని స్వాగతమిచ్చి సభామండపమునకు దీసుకొనిపోయిరి సుమారు ౬౦౦ ప్రేక్షకులు వచ్చినారు శ్రీ సుందర రామారావుగారు ప్రార్థనగావించిరి తదుపరి శ్రీజనార్దనముగారు గ్రంథాలయ స్థాపనదానిఅవసరమును తెలుపుచు శ్రీ జె లక్ష్మీనారాయణ బి ఏ బియల్ గారిని అధ్యక్షులుగా ఎన్నుకొనిరి అధ్యక్షులవారు కరతాళ ధ్వనులమధ్య తమస్థానమలంకరించిరి టి హయగ్రీవా చార్యులగారు ప్రారంభోపన్యాసముగావించుచు గ్రంథాలయాల అవసరముదానికై గ్రామీయుల సహకారము కావలయుననుచు గ్రంథాలయ అభివృద్ధికి అన్నివిధముల సహాయపడి తద్వారా విజ్ఞానమార్జించి దేశక్లిష్టపరిస్థితుల నెదుర్కొనవలెనని తెల్పిరి

శ్రీ జె లక్ష్మీనారాయణగారిట్లుచెప్పిరి.

మనుష్యునకుపశువునకుగల భేదమును తెల్పుచు మానవుడు అలోచనా పరుడు కావున విజ్ఞానమవసరము గ్రంథాలయం ద్వారా వ్యాపారవృద్ధికి విజ్ఞానములభించునని సాంఘిక జీవనము గురించి ఉదాహరణము లిచ్చుచు విజ్ఞానసాధనకై గ్రంథాలయ మవసరమనిరి. భారత దేశపురాతనస్థితిని పరస్తుత సమస్య లు పోగొట్టుటకు నివారణకై గ్రంథాలయాలే సాధనమని నేటి బానిసత్వమునుండి ప్రజాసంస్థలగు ఆంధ్ర మహాసభనుకూడ గ్రంథాలయములే పునాదులుగావుండెనని ఇంగ్లీషువారు భగవత్ప్రేరణవల్ల మనను పాలించుచు మనకు విద్యలేనివారలము కావున మనను పాలించుచున్నామని చెప్పుచుముగించిరి

కే. సత్యనారాయణగారు జాతీయగేయాన్ని పాడిరి

మనుష్యుండు సామాజిక జీవనము గడపుటకు ఎన్నియో మార్గములున్నవి అందులో గ్రంథాలయోద్యమము అవసరము. మహాపురుషుల జీవితములు గ్రంథాలయములందు చదివి వారి జీవితాదర్శాలను నేర్చుకొని దేశాభివృద్ధికి పాటు బడవచ్చునని చెలుపు కొంతయ్యగారు ఉపన్యసించిరి.

శ్రీ పెండ్యాల రాఘవరావుగారు "ప్రజాహిత గ్రంథాలయము"కు పేరు తగియున్నదని రష్యా యొక్క అభివృద్ధి విద్యవల్లనే కల్గినదని గ్రంథాలయాలలో దేశాభివృద్ధికరమైన విజ్ఞానమును సమకూర్చవలెనని గ్రంథాలయాల ద్వారా రాత్రి పాఠశాలలు గ్రంథపాలకులవల్ల నడుపబడవలెనని చెప్పుచు విరమించిరి.

శ్రీ. వి. రంగనాయకులు రవీంద్రనాథ ఠాగూరి గారి "జనగణ" యను గేయాన్ని చదివిరి.

శ్రీ దుగ్గిశెట్టి వెంకటయ్యగారీ విధంగా శెలవిచ్చిరి:—

హనుమకొండ పూర్వ చొప్పుత్వము లిగ్గి పునరుద్ధరించవలయునంటే ప్రజాహిత గ్రంథాలయమువల్లనే వీలు పడునని గ్రంథాలయాలు నడుపు విధానము తెల్పుచు వాని ద్వారా గ్రామ పారిశుద్ధ్యము. గ్రామపునర్నిర్మాణము గావింపవలెనని చెప్పిరి. శ్రీ సుందర రాంరావుగారు విద్య అర్థమును చెప్పుచు పల్లెటూరివారు విద్యకై పాటుపడవలసిన విధముల సామాన్య మాటలలో వాస్తవికతను చాటిరి. "పాడవే రాట్నమా" యను గీతము సభాసదుల హృదయ స్పందనము గావించినదిగా.

శ్రీ యం. యస్. రాజలింగంగారు ఉపన్యసించుచు పూర్వ భారతదేశపు ఎగుమతి దిగుమతి వివరాలు తెల్పుచు ప్రభుత్వము ఉప్పుపై పన్ను వేసిరంగా విధించింది. భారతదేశానికి ఉప్పు ఎంత అవసరము దానివలన ప్రభుత్వము పొందులాభమెంత మున్నగు ఆర్థిక శాస్త్రవిషయములను ఉదాహరణ యుక్తంగా తెల్పుచు ఇట్టి ముఖ్య విషయాలను గ్రంథాలయాలద్వారా తెల్సుకోవచ్చునని ఉప్పుకొరకు గాంధీగారు సల్పిన సత్యాగ్రహ ఉద్యమ చరిత్ర వివరాలు చెప్పుచు విరమించిరి.

శ్రీ పెండ్యాల రాఘవరావుగారు గ్రామాభివృద్ధికి గ్రంథాలయ మవసరము గ్రంథాలయములోనుండు పుస్తకములు గ్రామ్యభాషలోనుండి గ్రామములవసరముల దెల్పు విజ్ఞానమును తెల్పవలెనని, నేడు మనకు ప్రజా గ్రంథాలయాల అవసరము ముఖ్యముగా గ్రామీయ స్వయం సంపూర్ణత నొందుటకు గ్రంథాలయము సాధనమనియు వ్యవసాయ గ్రామపారిశ్రామిక విజ్ఞానముల గ్రామీయులలో ప్రచారము [illegible]

మేమేనా తక్కువ తినేది!

శాసనసభాసభ్యులకుగూడ కరువుభత్యం

ఐ. సి. యస్. ఉద్యోగులకు యితర పెద్దపదవోద్యోగులకు కరువుభత్యాలు యివ్వబడినప్పుడు. మాకుగూడా ఎందుకివ్వగూడదని ఢిల్లీ కేంద్రశాసనసభాసభ్యులుగూడా, తమకు దినమునకు యివ్వబడు ఎలవెన్సును ఎక్కువచేయవలయునని ప్రయాణ వ్యయముల క్రింద పదిరూపాయిలు అధికముగా యివ్వవలయునని కోరుచూ ఒక తీర్మానమును చేసినారు. తీర్మానాన్ని డా॥ లాల్‌చంద్ నవల్‌రాయ్‌గారు ప్రతిపాదించినారు. ఇట్లు కోరటానికి కారణము, ఢిల్లీ నగరములో జీవితవ్యయములు అపరిమితముగా పెరిగిపోయినవనీ, అందువల్ల తమకు ఆర్థికంగా లోటువస్తుందనీ తెలిపినారు. భూలాభాయి దేశాయి, నవాబ్‌జాద లియాఖత్‌అలీఖాన్ మొదలైనవారుగూడ దీని నంగీకరించినారట. ఇప్పుడిస్తున్న ఎలవెన్సుకు రు ౧౫ దినమునకు ఎక్కువ యివ్వవలయునన్నిపీరు కోరినట్లు తెలుస్తున్నది. శాసనసభయందు ప్రభుత్వపక్ష నాయకుడగు సర్ సుల్తాన్‌అహమదుగారీ విషయమును ఇండియా ప్రభుత్వమునకు తెలియపరచుటకై అంగీకరించినారట.

నిజాంరాష్ట్ర ఆంధ్రమహాసభ

తాత్కాలిక స్థాయిసంఘ ప్రకటన

స్థాయిసంఘకార్యాలయము ౨౩ ఫర్వరి బుధవారం ఉదయమునుండి హనుమకొండలోనున్న నాగృహమునకు మార్చబడుచున్నది. నాటినుండి ఉత్తరప్రత్యుత్తరములు హనుమకొండ నుండియే జరుపబడును.

౨. మహాసభలో ప్రవేశపెట్టబడు తీర్మానములన్నియు, ౧౫ అర్థిబేహస్తులోపల స్థాయిసంఘమునకు పంపవలయును.

మీ రామకోటేశ్వరరావు.
తాత్కాలిక స్థాయిసంఘ పక్షమున

సంస్కృతియను జాతీయతా చిహ్నముల అలవరచుకొనుటకు స్వాతంత్ర్యోద్యమునకు దారి తీయుటకు ప్రజా గ్రంథాలయాలే పని చేయవలసి యుంటుందని చెప్పుచు తాత్కాలిక కార్యకర్తలకు గ్రంథాలయాభివృద్ధికై హెచ్చరించుచు ముగించిరి.

రమా మనోహరుని గీతం పాడబడెను. తదుపరి రుద్రదేవుగారు గంభీరముగా చమత్కృతిగా ఉపన్యసించుచు ప్రజా గ్రంథాలయాలు అని చెప్పిన మిత్రుడు పొరపడినాడని, ప్రజలందరిని పైకి తీసికోపోవాలంటె, పండితుల చేయాలియని, ప్రతివాడు ఉన్నతపదవి నభిలషించవలెనని, ప్రజాభాష, ప్రజా గ్రంథాలయము, ప్రజాసమస్యలు, ఉన్నతపదము బదులు, దేశీయులను క్రిందికి తీసుకొనిపోవుటమేనని ప్రతివారు మహాత్మాగాంధిగారివలె శక్తి సామర్థ్యముల సంపాదించుకోవలెనని చక్కగా ఉపదేశించిరి, అంత్యమున ప్రజాహిత గ్రంథాలయమునకు శ్రీ. వి. జనార్దనముగారి అధ్యక్షతన పదకొండుగురితో నొక కార్యవర్గము యేర్పడినది.

అధ్యక్షులు ఉపసంహారణోపన్యాసముతో అందరి ఉపన్యాసముల సింహావలోకనము జేసిరి.

జనార్దనముగారి కృతజ్ఞతలతో 9½ గం. సభ ముగిసెను. తదుపరి కార్యకర్తలందరు హన్మకొండ వరంగల్ పెద్దలుందు విందు జరిగినది.

పెండ్యాల శేషగిరిరావు
స్వకీయ విలేఖరి,
వరంగల్ తాలూకా

గోలకొండ గ్రంథాలయం

మార్క్సిజంఅంటే యేమి?

అనువాదకులు "చంద్రం" గారు ప్రకాశకులు - ప్రజాశక్తి కార్యాలయం బెజవాడ వెల తొమ్మిది అణాలు. పుటలు ౬౦

మూలగ్రంథకర్త ఎమిల్ బరను అనువాదం చక్కగా చేయబడినది. కార్ల్‌మార్క్సు వ్రాసిన "కాపిటల్" అను అర్థశాస్త్ర ము ౧౯వ శతాబ్దంలో ప్రపంచములోనే ఒక గొప్ప పరివర్తనం కలిగించినది. అది కమ్యూనిస్టుల బైబిల్ అని అంటారు. ఈకాలములో దాన్ని అర్థం చేసుకొనువారే అరుదు. కాని ప్రతివాడు ఏమో అర్థంచేసుకొన్నట్లో దబాయిస్తూ మాట్లాడేషేషన్ అయిపోయింది. క్యాపటల్ అంతటికీ సరిగా అవగాహనం అయ్యేవి అటువంటి కావున ఈగ్రంథం మార్క్సు సిద్ధాంతాన్ని అర్థం చేసుకొనేదానికిని చాలా పనికివస్తుంది. ఈ చిన్న ప్రచురమును అందరూ కాస్త ఓపికపట్టి చదువవలెను.

కమ్యూనిస్టులు కాంగ్రెసు

కర్త పి. సి. జోషీ అనువాదకులెవ్వరో తెలువలేదు. పుటలు ౪౫ వెల నాలుగణాలు. ప్రకాశకులు ప్రజాశక్తిపత్రిక బెజవాడ.

కాంగ్రెసువారితో సఖ్యంకోరే సద్భావనతోనే ఈగ్రంథం పుట్టినట్లు కనబడుతుంది. కాని ఇందలి దృష్టిలో కాంగ్రెసువారేకీభవించే లక్షణం కానరాదు. ఉభయపక్షాలు వారివి. ఒకరినొకరు తప్పుపట్టిరే తమపార్టీ నెగ్గనేవరకు ఇది కమ్యూనిస్టు దృక్పథం వారికి అవసరమగు గ్రంథము.

ఆంధ్రశ్రీ

వెల ౧ రూ. దీనిని సికింద్రాబాదు ఆంధ్రసారస్వత మహాసభవారు ప్రకటించినారు. గతమాసం సికింద్రాబాదులో వైభవవారు గొప్పసభచేసిరి. ఆ సందర్భములో ఈ ప్రత్యేకసంచికను ప్రకటించిరి. ఇది వ్యాసాలు పద్యాలు విమర్శలు కలవు. కొన్ని చాలాచక్కగా వ్రాసినవి కలవు. పాండురంగమహాత్మ్యములోని పాటలీపను బులుసువెంకటరమణయ్య ఉభయభాషాప్రవీణగారు తప్పుబట్టిరి. కొన్నిపదాలలో అందగా తప్పుకానవచ్చుటలేము. "బంటుబైద" అను పదమున కర్థముతప్పని తాముకూడా ఇంచుమించు ఆదేఅర్థమిచ్చినారు "పసులకాపరియగు పిల్లవాడని వ్రాసినారు. బైద అనుపదము తెనుగుపదంకాదు "ప్యాద" అను పార్శీపదము కాలిబంటు అని అర్థము. కాన వనిపాట. కూరగాయ అన్నటు బంటపైన అనునది ఒకేబంటు అనునర్థమిచ్చును. తప్పుపట్టినవారే తప్పిపోయినారు. కాళోజీగారిపాట చాలా బాగాఉన్నది. కిన్నెరసాని సోయగము చక్కని విమర్శ దీనిని ప్రచురించిన బతుసుమల్లి వెంకట దత్తాత్రేయ శర్మగారిని అభినందిస్తున్నాము.

శ్రమజీవి జన్మదినసంచిక

రాజమండ్రి రాంపుటలు వెల ౮ అణాలు ఇందు చాలా చిట్టికథలున్నవి. ఆంధ్రదేశములోని పత్రికల పట్టిని ఇచ్చినారు. అది సమగ్రమే ఈరాష్ట్రంలోని విభూతి. సుజాత, మున్నగుపత్రిక లిందెక్కలేదు. వివిధవిషయాలుకూడా ఇందున్నవి.

మృత్యువును జయించుటెట్లు

మూలకర్త. సాత్వళేకర్‌గారు అనువాదకులు. మంచికంటి కృష్ణయ్యగారు. ప్రకాశకులు తత్వజ్ఞాన ప్రబోధినీ మాలవారు, వెల ౧ రూ. ప్రాప్తిస్థానం. శ్రీరామబుక్కుడిపో మార్కెటువీధి సికింద్రాబాదు.

ఇందు వేదమంత్రాల నుదహరించి వాటిద్వారా దీర్ఘాయుష్యమును పొందువిధానమును నిరూపించినాడు. ఈవిషయమున అభిమానము భక్తివిశ్వాసము కలవారికిది చదువదగిన గ్రంథము.

Printed and Published by Ramakrishna Reddy at Golkonda Press, [illegible] Praathapa Reddy, B.A. B.L.